# Sarala Ergonomic Keyboards - Telugu

© Krishna Dhullipalla

Version 2.2 February 14, 2014

## Learn Sarala in 2 Hours

## రెండు గంటల్లో సరళ నేర్చుకునేందుకు సూచనలు

ఒక సారి సరళ నేర్చుకుంటే, మీరు జీవితాంతము, తక్కువ key strokes తో ఎక్కువ పదాలు type చేయవచ్చు. ఉదాహరణకు, ఒక వ్యాసం type చేయడానికి, వేరే keyboards తో 10 గంటలు పడితే, అదే వ్యాసం, సరళ తో 6 లేదా 7 గంటలలో అయిపోతుంది. దాని వల్ల, మీకు వేళ్లమీద ఒత్తిడి తగ్గుతుంది. Carpal tunnel syndrome లాంటివి నివారించడానికి ఉపయోగ పడుతుంది.

ఈ exercise లు మొదలు పెట్టే ముందుగా keyboard ను తెలుగు mode లో పెట్టాలి. మీ computer లో సరళ install చేసి ఉంటే, taskbar మీద కుడి పక్కన EN అని కనబడుతుంది. EN మీద click చేస్తే TE (Telugu) అని option కనబడుతుంది. దాన్ని click చేస్తే, keyboard Telugu mode లోకి వెళ్తుంది.

ఈ క్రింద ఇచ్చిన సరళ keyboard layout print చేసుకోని, దగ్గర ఉంచుకోండి.




**Each Key on the Sarala key board, can produce up to four characters as follows:**




Normal state characters are shown on the bottom right.
SHIFT state characters are shown on the top right.
CTRL+ALT state characters are shown on the bottom left, if any.
CTRL+ALT+SHIFT state characters are shown on the top left, if any.
CTRL + ALT + SPACEBAR generates NBSP (Non-Breaking Space)

క్రింద ఇచ్చిన ప్రతి Exercise లో ఇచ్చిన పదాలు, ఒక్కొక్కటి పది సార్లు practice చేయండి.

# Exercise 1

ఈ exercise లో ముఖ్యమైనవి, ఎక్కువగా వాడేవి అయిన  హల్లులు, గుణింతాలు నేర్చుకుందాం.

| పదం | Key strokes | వివరణ |
|---|---|---|
| కమల | kml | k, m, l  type చేస్తే చాలు.  3 సార్లు a type చెయ్యనక్కర లేదు. |
| పదవి | pdvi | p type చేస్తే ప వస్తుంది.  d type చేస్తే ద వస్తుంది.  v type చేస్తే వ వస్తుంది.  i type చేస్తే గుడి  (ి) వస్తుంది. |
| మేడ | mec | మ కోసం m type చేయాలి.  ఏత్వం వొల్లు  ( ే)  కోసం e type  చేయాలి. డ కోసం d క్రిందుగా  ఉన్న c type చేయాలి.  చివర లో a అక్కర లేదు. |
| కుదురు | kuduru | ర కోసం r,  కొమ్ము  (ు)  కోసం u type చేయాలి. |
| కోపము | kopmu | ఓత్వం వొల్లుకు  (ో)  o type చేయాలి. |
| లేత | let | త కోసం t type చేయాలి. చివర లో a అక్కర లేదు. |
| వేదన | vedn | వ కోసం v,  న కోసం n type చేయాలి. |
| చేతన | hetn | చ కోసం h type చేయాలి. |
| కాకి | kjki | దీర్ఘం  (ా)  కోసం j type చేయాలి.  దీర్ఘానికి,  j కు సంబంధం ఏమిటా అని మీకు ఆశ్చర్యం గా ఉండవచ్చు.  దీర్ఘం తెలుగులో చాలా ఎక్కువగా వాడతాం. అందుకని దీన్ని కుడిచేతి చూపుడు వేలు కి map చేయడం జరిగింది. |
| కాంతి | kjsti | సున్న కావాలంటే s type చేయాలి.  ఇది కూడా మీకు ఆశ్చర్యం గా ఉండవచ్చు.  కారణం తెలుగులో స కంటే సున్న రెండింతలు వాడతాం. అందుకని,  స ను w కు map చేసి,  సున్న ను s కు map చేయడం జరిగింది. |
| కసి | kwi | స కోసం w type చేయాలి. |
| పాశము | pj/mu | శ తెలుగు లో అంతగా ఎక్కువ వాడం కనుక,  శ ను / కు map చేయడం జరిగింది.  మరి / ఎలా type చెయ్యాలి అని మీకు ప్రశ్న రావచ్చు . ఇది తరువాత exercise లో తెలుస్తుంది. |
| పాట | pj; | త ను t కు map చేశాం కనుక,  ట అంతగా వాడం కనుక,  ట ను ; కు map చేయడం జరిగింది. మరి ; ఎలా type చెయ్యాలి అని మీకు ప్రశ్న రావచ్చు . ఇది తరువాత exercise లో తెలుస్తుంది |
| యోగం<br>గాయం | aogs<br>gjas | య కోసం a type చేయాలి.  గ కోసం g type చేయాలి. |
| జత | [t | జ కావాలంటే ప పక్కనే ఉన్న  [  type చేయాలి. |

# Exercise 2

ఈ exercise లో మిగిలిన తక్కువగా వాడే గుణింతాలు నేర్చుకుందాం.

| పదం | Key strokes | వివరణ |
|---|---|---|
| గీత | gyt | గుడి దీర్ఘం (ీ) కావాలంటే y type చేయాలి. ee అని రెండు key strokes చెయ్యనక్కర లేదు. |
| పెరుగు | pqrugu | ఎత్వం (ె) కోసం, q type చేయాలి. ఎత్వం తెలుగు లో అంతగా వాడం కనుక, దాన్ని q కు map చేయడం జరిగింది. |
| కొలత | kzlt | ఒత్వం (ొ) కోసం z type చేయాలి. తెలుగు లో ఒత్వం చాలా తక్కువగా వాడతాం. అందుకని z కు map చేయడం జరిగింది. |
| కూత | kxt | కొమ్ముదీర్ఘం (ూ) కోసం x type చేయాలి. తెలుగు లో కొమ్ము దీర్ఘం కూడా చాలా తక్కువగా వాడతాం. అందుకని x కు map చేయడం జరిగింది. |
| పైరు<br>మైలు | p]ru<br>m]lu | ఐత్వం (ై) కోసం ] type చేయాలి. ఇది కూడా చాలా తక్కువ వాడే గుణింతం కనుక ] కు map చేయడం జరిగింది. |
| కౌలు | k\lu | ఔత్వం (ౌ) కోసం \ type చేయాలి. ఇది కూడా చాలా తక్కువ వాడే గుణింతం కనుక \ కు map చేయడం జరిగింది. ఈ key ] కి కుడి ప్రక్కగా ఉంటుంది. |
| మృగము | m`gmu | ఋత్వం (ృ) కోసం ` type చేయాలి. ఈ key 1 కి ఎడమ ప్రక్కగా ఉంటుంది. |

# Exercise 3

ఈ exercise లో తక్కువగా వాడే హల్లులు (ళ, హ, ఱ, ష) నేర్చుకుందాం.

| పదం | Key strokes | వివరణ |
|---|---|---|
| కళ | kL | ళ కోసం L (shift) type చేయాలి. |
| హంస | Vsw | హ కోసం V (shift) type చేయాలి. |
| ఱాయి | Rjai | ఱ కోసం R (shift) type చేయాలి. |
| షాపు | Wjpu | ష కోసం W (shift) type చేయాలి. shift చేయక పోతే స వస్తుందని ఇంతకు ముందు exercise లో నేర్చుకున్నారు. |

# Exercise 4

ఈ exercise లో నకారపొల్లు, సంయుక్తాక్షరాలు నేర్చుకుందాం. ఇది చాలా తేలిక. నకారపొల్లు కోసం, వత్తు కోసం, f type చెయ్యాలి. సంయుక్తాక్షరాలు తెలుగు లో చాలా వస్తాయి కనుక, దానికి కావాల్సిన key ని చూపుడు వేలుకు map చేయడం జరిగింది. ఈ క్రింది పదాలను practice చేయండి.

| పదం | Key strokes |
|---|---|
| బుక్ | bukf |
| కుక్క | kukfk |
| పత్రం | ptfrs |
| బుగ్గ | bugfg |

సంయుక్తాక్షరం మీద గుణింతం కావాలంటే, ముందు సంయుక్తాక్షరం ఏర్పరచి, తరువాత గుణింతం పెట్టాలి. ఉదాహరణకు, క్రింద ఇచ్చిన పదాలు practice చేయండి.

| పదం | Key strokes |
|---|---|
| పక్షి | pkfWi |
| రాత్రి | rjtfri |
| ఏర్పాటు | Erfpj;u |
| తక్కువ | tkfkuv |
| మహాత్ముడు | mVjtfmucu |
| శ్రీ | /fry |
| స్త్రీ | wftfry |

పాస్బుక్ కావాలంటే pjwfbukf type చేస్తే కుదరదు. పాస్బుక్ అని వస్తుంది. నకారపొల్లు వత్తుగా మారకుండా నకారపొల్లు లాగా మిగిలిపోవాలంటే, f తరువాత 'ZWNJ' (Zero Width Non-Joiner) type చేయాలి. 'ZWNJ' కావాలంటే, Ctrl+Alt+x కాని, Ctrl+Alt+z కాని, Ctrl+Alt+c కాని, Ctrl+Alt+v కాని, type చేయాలి. కనుక పాస్‌బుక్ కోసం, pfwf Ctrl+Alt+x bukf type చేయండి.

వట్టి గుణింతం మాత్రమే కాని వత్తు మాత్రమే కాని type చేయాలంటే చాల కష్టం. అన్ని applications లో వీలు కాదు. Notepad లాంటి వాటిల్లో వీలవుతుంది. దానికి 'ZWJ' (Zero Width Joiner) వాడాలి. ఉదాహరణకు దీర్ఘం ( ా ) మాత్రమే కావాలంటే, 'ZWJ', అంటే Ctrl+Alt+A type చేసి, తరువాత j type చెయ్యాలి.

క వత్తు ( ్క ) మాత్రమే కావాలటే 'ZWJ', అంటే Ctrl+Alt+A type చేసి, తరువాత f, k type చెయ్యాలి.

# Exercise 5

Exercises 1, 2 లో అన్ని గుణింతాలు నేర్చుకున్నారు. అవే keys ను shift చేస్తే అచ్చులు వస్తాయి. 'అ' కోసం, shift-F చేయాలి.

| పదం | Key strokes |
|---|---|
| అర | Fr |
| ఆకు | Jku |
| ఇది | Idi |
| ఈగ | Yg |
| ఉడుత | Ucut |
| ఊయల | Xal |
| ఎద | Qd |
| ఏమి | Emi |
| ఐదు | }du |
| ఒకటి | zk;i |
| ఓడ | Oc |
| ఔను | \|nu |

# Exercise 6

Exercise 1 లో ముఖ్యమైన హల్లులు నేర్చుకున్నారు. అవే keys ను shift చేస్తే వాటి క్రింద వత్తు రూపాలు వస్తాయి.

| పదం | Key strokes |
|---|---|
| శాఖ | /jK |
| ఘోరము | Gormu |
| ఛీ | Hy |
| ఝణ | {N |
| పాఠము | pj:mu |
| ఢీ | Cy |
| విధాత | viTjt |
| సుధ | wuD |
| ఫలము | Plmu |
| భర్త | Brft |

# Exercise 7

ఇప్పుడు, ఎక్కువగా వాడని, ప్రత్యేకాక్షరాలు, ప్రత్యేక పదాలు గురించి తెలుసు కుందాం.

| పదం | వివరణ |
|---|---|
| కౄరుడు | కావాలంటే k Ctrl+Alt+r rucu type చేయాలి. Ctrl_Alt_r కొన్ని Application లో సరిగ్గా పని చేయదు. అలాంటి సందర్భాలలో Ctrl_Alt_e, Ctrl_Alt_w, Ctrl_Alt_q try చేయండి. |
| ఋణము | కావాలంటే ~Nmu type చేయాలి. |
| ౠ | కావాలంటే Ctrl+Alt+Shift+r type చేయాలి. |
| ఞ | కావాలంటే < type చేయాలి. |
| ఙ | కావాలంటే > type చేయాలి. |
| ఁ (అరసున్న) | కావాలంటే capital M type చేయాలి. |
| ః (విసర్గ) | కావాలంటే capital S type చేయాలి. |
| ఽ (అవగ్రహ) | కావాలంటే capital A type చేయాలి. |

# Exercise 8

ఈ exercise లో తెలుగు అంకెలు ఎలా type చేయాలో తెలుసుకుందాం. ఏ అంకె కావాలంటే, దానిని, Ctrl+Alt తో పాటు నొక్కాలి.

| అంకె | Key strokes |
|---|---|
| ౧ | Ctrl+Alt+1 |
| ౨ | Ctrl+Alt+2 |
| ౩ | Ctrl+Alt+3 |
| ౪ | Ctrl+Alt+4 |
| ౫ | Ctrl+Alt+5 |
| ౬ | Ctrl+Alt+6 |
| ౭ | Ctrl+Alt+7 |
| ౮ | Ctrl+Alt+8 |
| ౯ | Ctrl+Alt+9 |
| ౦ | Ctrl+Alt+0 |

# Exercise 9

ఈ exercise లో punctuation marks ఎలా చేయాలో తెలుసుకుందాం.

| పదం | వివరణ |
| --- | --- |
| / | కావాలంటే Ctrl+Alt+/ type చేయాలి. |
| ; | కావాలంటే Ctrl+Alt+; type చేయాలి. |
| : | కావాలంటే Ctrl+Alt+Shft+; type చేయాలి. |
| < | కావాలంటే Ctrl+Alt+, type చేయాలి. |
| > | కావాలంటే Ctrl+Alt+. type చేయాలి. |

--: సమాప్తము :--